# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 238 | వరంగల్ | గురువారం, 18 జూన్ 2026 | పేజీలు : 02







## గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన

# రవాణా సౌకర్యం కల్పిస్తాం..

- రూ.20 కోట్లతో రహదారి విస్తరణ పనులు
- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, దేవరుప్పుల :** గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం లోని దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం రహదారులు, భవనముల శాఖ (PWD) ఆధ్వర్యంలో చేపట్టనున్న పీడబ్ల్యూడీ రోడ్డు నుండి కొలుకొండ వరకు వయా చిన్నమదూర్, అప్పిరెడ్డిపల్లి గ్రామాల మీదుగా వెళ్లే రహదారిని రెండు వరసల (టూ లేన్) రహదారిగా విస్తరించే పనులకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. సెంట్రల్ రోడ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (CRIF) నిధుల ద్వారా రూ.20 కోట్ల అంచనా వ్యయంతో ఈ రహదారి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రహదారుల విస్తరణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ రహదారి పూర్తయితే కొలుకొండ, చిన్నమదూర్, అప్పిరెడ్డిపల్లి తదితర గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్యార్థులు, ఉద్యోగుల ప్రయాణాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని వారు అన్నారు. కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు లకవత్ ధన్వంతి, పీసీసీ సభ్యులు డా, లక్ష్మీ నారాయణ , బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రదనకార్యదర్శులు, స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.



## 24 న వేట ఇండియా

# ప్రారంభోత్సవం

- పోస్టర్‌ను ఆవిష్కరించిన ఫౌండర్ ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** విమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (వేటా) ఇండియా సంస్థ ప్రారంభోత్సవం, విమెన్ ఎంపవర్‌మెంట్ సమ్మిట్ 2026 జూన్ 24న జూబ్లీ హిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నట్లు సంస్థ ఫౌండర్ అండ్ అడ్వైసర్ చైర్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె పోస్టర్ ని ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల సాధికారత, నాయకత్వ వికాసం, ఉపాధి, విద్య, ఆరోగ్య రంగాల్లో సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో వేటా ఇండియాను దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపారు. మహిళల జీవితాల్లో నిజమైన సాధికారత అంటే నిర్ణయాధికారం, ఆత్మవిశ్వాసం, నాయకత్వం మరియు అవకాశాల సృష్టి అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు, యువతులు, విద్యార్థినులు మరియు మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించే వేదికగా వేటా ఇండియా నిలుస్తుందని తెలిపారు. జూబ్లీ హిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్న ఈ సమ్మిట్‌లో మహిళా సాధికారత, న్యాయ అవగాహన, ఉపాధి, నాయకత్వం, ఆరోగ్యం, సుస్థిర అభివృద్ధి, కెరీర్ నిర్మాణం వంటి అంశాలపై ప్రముఖులు ప్రసంగించనున్నారని వెల్లడించారు.

**సమ్మిట్‌లో పాల్గొనే ప్రముఖ స్పీకర్లు**

జస్టిస్ టి. రజని - మాజీ హైకోర్టు న్యాయమూర్తి, నీరజా ఐఎఫ్ఓఎస్ (రిటైర్డ్) మాజీ సీనియర్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి డా. కె. పద్మావతి ప్రిన్సిపాల్, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్, బేగంపేట

* డా. పావని ఇటిక్యాల - ఆర్థికవేత్త, పరిశోధకురాలు
* రజిత మైనంపల్లి - లైఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ కోచ్
* ప్రేమ పావని - మహిళా హక్కుల ఉద్యమకారిణి
* శైలజా సంఘీ - కెరీర్ డెవలప్‌మెంట్ & ప్లేస్‌మెంట్ నిపుణురాలు
* డా. కావ్య దెందుకూరి - హెపటాలజిస్ట్ & లివర్ ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్
* హైమా రెడ్డి వుల్పాల - గ్లోబల్ తెలుగు కమ్యూనిటీ లీడర్

ఈ కార్యక్రమానికి తెలంగాణ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అలాగే రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక అతిథిగా పాల్గొననున్నారు.




**గౌరవ అతిధులుగా..**

* జస్టిస్ టి. రజని - మాజీ హైకోర్టు న్యాయమూర్తి
* కె. రత్నప్రభ ఐఏఎస్ (రిటైర్డ్) - మాజీ ప్రధాన కార్యదర్శి, కర్ణాటక ప్రభుత్వం

బి. సుమతి ఐపీఎస్ - పోలీస్ కమిషనర్, మల్కాజిగిరి కమిషనరేట్ పాల్గొననున్నారు. సమ్మిట్ అనంతరం సమాజంలో విశిష్ట సేవలు అందించిన మహిళా నాయకులను సన్మానించనున్నారు.

**హానరింగ్ ఇన్‌స్పైరింగ్ ఉమెన్ లీడర్స్**

* జస్టిస్ టి. రజని - ఉమెన్ ఇన్ లా & జస్టిస్ ఎక్సలెన్స్ అవార్డు
* కె. రత్నప్రభ ఐఏఎస్ (రిటైర్డ్) - ఉమెన్ ఇన్ గవర్నెన్స్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ లీడర్‌షిప్ అవార్డు

బి. సుమతి ఐపీఎస్ - ఉమెన్ ఇన్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ & పబ్లిక్ లీడర్‌షిప్ అవార్డు

* నీరజ ఐఎఫ్ఓఎస్ - ఉమెన్ ఇన్ అగ్రికల్చర్, సస్టైనబిలిటీ & నేషన్ బిల్డింగ్ అవార్డు
* పద్మశ్రీ డా. శోభా రాజు - లైఫ్‌టైమ్ కాంట్రిబ్యూషన్ టు కల్చర్ & వాల్యూస్ అవార్డు
* డా. కావ్య దెందుకూరి - యంగ్ ఉమెన్ మెడికల్ లీడర్‌షిప్ అవార్డు

అదేవిధంగా "ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు షార్ట్ ఫిల్మ్ చాలెంజ్ - 2026" విజేతల ప్రకటన, నగదు బహుమతుల ప్రదాన కార్యక్రమం కూడా నిర్వహించబడనుంది.

మహిళల విద్య, ఉపాధి, నాయకత్వం, ఆరోగ్యం, డిజిటల్ సాధికారత, న్యాయ అవగాహన సామాజిక భాగస్వామ్యానికి కొత్త దిశను చూపే వేదికగా వేటా ఇండియా నిలుస్తుందని హనుమండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా చిట్యాల సోమన్న



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఈనెల 16న లింగాల గణపురం మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మూడో మహా సభలో జిల్లా అధ్యక్షులుగా పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల సోమన్న ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సోమన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వివిజి రాంజీ చట్టాన్ని అమలు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలలో పనులు దొరకని పరిస్థితి ఉందని. పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కూలీలకు రోజువారిగా 700 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం తీసుకొచ్చిన నూతన చట్టాన్ని రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వమే నేరుగా పాత పద్ధతి ప్రకారం 90% నిధులు విడుదల చేయాలని, కార్మికులను ఇబ్బంది పెట్టే రెండుసార్లు ఫోటోలు తీసే విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కూలీలకు పనిచేసే స్థలంలో కనీస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సురేష్

**పాలకుర్తి వాణి, కొడకండ్ల : కొడకండ్ల మండల ఎస్సై చింత రాజు సోదరుడు సురేష్ వివాహ వేడుకకు కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు NREGS రాష్ట్ర మాజీ డైరెక్టర్ అందే యాకయ్య , సొసైటీ డైరెక్టర్ గుండెబోయిన ఉప్పలయ్య , మాజీ డైరెక్టర్ దూలం సతీష్, నర్మెట శేఖర్, సోమేశ్వర్ శ్రీనివాస్, సుమన్ పాల్గొన్నారు.**



# ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు చిట్యాల సంగీత సాయి పాలకుర్తి మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నేడు తమ నూతన గృహాల్లో గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కామారపు సునీల్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడం ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు.

# కేజీబీవీల్లో ఏడుగురు ప్రత్యేకాధికారుల బదిలీ

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా లల్లో (కేజీబీవీ) పనిచేస్తున్న ఏడురుగు ప్రత్యేక అధికారులను ఇదే జిల్లా పరిధిలోని ఇతర కేజీబీవీలకు బదిలీ చేస్తూ మంగళ వారం కలెక్టర్, జిల్లా ఇన్చార్జ్ డీఈవో సందీప్ కుమార్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. జి. ప్రశాంతి కేజీబీవీ చిల్పూర్ నుంచి పాలకుర్తి, బి. నవీన పాలకుర్తి నుంచి జాఫర్ ఘడ్ ఎల్. అన్నపూర్ణ లింగాల ఘన్పూర్ నుంచి జనగామ, పి. సుకన్య దేవురుప్పుల నుంచి లింగాలఘన్పూర్, దూపం రాణి జనగామ నుంచి నర్మెట, బైరోజు రజిత నర్మెట నుంచి దెవరుప్పుల, స్వప్న జఫర్ గఢ్ నుంచి చిల్పూర్కు బదిలీ చేశారు. కస్తూర్బా విద్యాలయాల పని తీరు మరింత మెరుగ్గా చేసేందుకు ఈ బదిలీలు చేపట్టినట్ల పేర్కొన్నారు. కాగా జనగామ డీఈవో నిబంధనలకు విరుద్ధంగా చేసిన కేజీబీవీ ప్రత్యేక అధికారుల బదిలీలను వెంటనే రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, ఎ. వెంకటట్ ఒక ప్రక టనలో డిమాండ్ చేశారు.

WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341